క్లుప్తంగా

అభివృద్ధికే ఓటు వేశారు..


బానోతు హరిప్రియ

ఇల్లెందు: గడిచిన ఐదేళ్లు ప్రజల మధ్య ఉండి వారి అభివృద్ధికి పాటుపడిన తనకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ అన్నారు. గురువారం పోలింగ్ అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్ని కుయుక్తులు పన్నినా నా గెలుపు ఖాయం అన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నట్లు చెప్పారు. తనకు ఓటేసిన ప్రజలకు, టీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

విజయం తథ్యం..


కోరం కనకయ్య

ఈ ఎన్నికలు అరాచకానికి ధర్మానికి, నీతికి న్యాయానికి మధ్య జరిగిన ఎన్నికలుగా భావిస్తున్నానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. వాస్తవంగా ప్రత్యర్థి పార్టీలకు అధికార పార్టీ మీద వ్యతిరేకత ఉండటం సహజం. కానీ ఈసారి ఎన్నికలు ఏకపక్షంగా సాగినట్లు తమకు అనుకూలగా మారిందనిపిస్తోంది.

ఎండలో ఇబ్బంది పడిన ఓటర్లు


కోయగూడెం పోలింగ్ కేంద్రంలో ఎండలో వేచి ఉన్న మహిళా ఓటర్లు

టేకులపల్లి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఎంతో ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. కానీ అక్కడ సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డారు. కోయగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో చిన్న టెంట్ మాత్రమే వేశారు. అది సరిపోలేదు. ఓటర్లు రోడ్డు వరకు బారులు తీరాల్సి వచ్చింది. టెంట్ సగమే ఉండటంతో వెనకాల నిలబడి ఉన్న ఓటర్లు ఎండలోనే ఇబ్బందులు పడ్డారు. మహిళలు తమ చీర కొంగును తలపై వేసుకుని ఎండ నుంచి ఉపశమనం పొందారు.

87.3 శాతం నమోదు

జూలూరుపాడు: రాష్ట్ర శాసనసభకు గురువారం జరిగిన ఎన్నికల్లో జూలూరుపాడు మండలంలో 87.3 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 27,632 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 24,123 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 88.7 శాతం రాగా, ఈ సారి 87.3 శాతం పోల్ కావడంతో గతం కంటే 1.4 శాతం తక్కువ నమోదు అయింది. 36 పోలింగ్ స్టేషన్లలో ఉదయం 7 గంట నుంచి ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ సాయంత్రం 5 గంటలు వరకు కొనసాగింది. అయితే భేతాళపాడు, వెంగన్నపాలెం, పడమటనర్సాపురం తదితర గ్రామంలోని పోలింగ్ స్టేషన్లలో సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఈ పోలింగ్ స్టేషన్లలో అత్యధికంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం, సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు రావడంతో ఆలస్యమైందని తహసీల్దార్ పేర్కొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఉదయం నుంచే ఊపందుకున్న పోలింగ్
- అందరికీ అందని అధికార పార్టీ పైకం
- డబ్బులు పంపిణీ చేయలేదని మొరాయించిన ఓటర్లు

ఇల్లెందు: ఇల్లెందు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగానే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఓటర్లు ఒకింత అసౌకర్యానికి గురయ్యారు. ఎన్నికల సిబ్బంది నిర్దేశించిన కేంద్రాల్లో ఉదయం నుంచే పోలింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని వెనుదిరిగారు. ఎన్నికల ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి జే.కాశయ్య, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.రవికుమార్, పోలీసు బందోబస్తును డీఎస్పీ ఎస్వీ రమణమూర్తి పర్యవేక్షించారు. సీఐ టి.కరుణాకర్, ఎస్ఐలు రవూఫ్, అప్పారావు బందోబస్తు నిర్వహించారు.

ఇల్లెందురూరల్: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ ఓటర్లు స్వలంగా చేరుకోవడంతో మందకొడిగా సాగింది. ఎనిమిది గంటల నుంచి ఓటర్లు ఒక్కొక్కరుగా చేరుకోవడంతో ఎక్కడా భారీ క్యూ కనిపించలేదు. పోలింగ్ ప్రారంభ సమయంలో మాణిక్యారం, నిజాంపేట గ్రామాలలో ఈవీఎంలు గంటపాటు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఇక భద్రుతండాలో సాయంత్రం పోలింగ్ బూత్‌కు ఓటర్లు అధిక సంఖ్యలో చేరుకోవడంతో ఆరుగంటల వరకు పోలింగ్ సాగింది. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇల్లెందు, కొమరారం పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

కొత్తగూడెంటౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. రామవరంలోని పాత పోలీసు స్టేషన్‌లోని పోలింగ్ బూత్‌లో ఈవీఎంలు గంటగంటకూ మొరాయించడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేయడంతో పాటు గొడవకు దిగారు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ చివరి గంటలో ఓటర్లు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

కొత్తగూడెంరూరల్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర డీగ్రీ కళాశాలలో గురువారం జరిగిన ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ రామచంద్ర డీగ్రీ కళాశాలలో ఆరు పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓట్లు సాయంత్రం 4 గంటలకు ముగిసినా, ఆరు గంటల వరకు పోలింగ్ జరిగింది. ఈ పోలింగ్‌లో అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ రామకృష్ణ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్: మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. 11 గంటల వరకు మందకొడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత ఊపందుకుంది. మండలంలో 24 పోలింగ్ కేంద్రాలు ఉండగా రాఘవాపురం, సీతంపేట బంజర, కొత్త అంజనాపురం, సర్వారం, వేపలగడ్డ పోలింగ్ కేంద్రాలు మినహా మిగిలిన చోట్ల సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. ఈ కేంద్రాల్లో అప్పటి వరకు వరుసలో నిలబడి ఉన్న ఓటర్లను కేంద్రం లోపలికి అనుమతించి ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు.

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాల్లో కార్మిక కుటుంబాలు, సామాన్యులు, స్థానిక ప్రజలు గురువారం ఉదయం 7 గంటల నుంచే ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌ల్లో బారులుదీరారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగింది. ఆ తరువాత క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. కొన్నిచోట్ల దివ్యాంగులకు వీల్‌చైర్ ఏర్పాటు చేయగా, కొన్నిచోట్ల ఏర్పాట్లు చేయని కారణంగా ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

పాల్వంచ: ఉదయం 7 గంటలకు మొదలైనా 10 గంటల తర్వాత దాదాపు అన్ని కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి కనిపించారు. వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు సైతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా కేంద్రాల వద్ద మున్సిపల్ సిబ్బందిని వారిని వీల్ చైర్లలో తీసుకెళ్లి ఓటు వేయించారు.


కొత్తగూడెంరూరల్: శ్రీరామచంద్ర డీగ్రీ కళాశాలలో బారులు దీరిన ప్రజలు


సింగరేణి(కొత్తగూడెం): పోలింగ్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల పర్యవేక్షణాధికారి కమల్ కిశోర్


సుజాతనగర్: సీతంపేటలో ఓటు వేసేందుకు బారులు దీరిన ఓటర్లు


చుంచుపల్లి: రామాంజనేయ కాలనీలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న జలగం వెంకట్రావు


విద్యానగర్‌లోని 199,200 పోలింగ్ కేంద్రాల్లో ఓటేసేందుకు బారులు దీరిన ఓటర్లు


పాల్వంచ: బొల్లేరుగూడెం పాఠశాల వద్ద ఓటర్ స్లిప్‌లతో మహిళలు


పాల్వంచలో ఓటింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి భాస్కర్‌రావు


జూలూరుపాడులో ఓటు వేసేందుకు వీల్ చైర్‌లో వస్తున్న వృద్ధుడు


పాత పాల్వంచలో బారులు దీరిన ఓటర్లు


సూపర్‌బజార్(కొత్తగూడెం): ఓటు వేసిన తల్లీకూతుళ్లు


ఇల్లెందురూరల్: ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓలు


ఇల్లెందు: మామిడి చెట్ల బడి పాఠశాలలో ఓటు వేసిన దిండిగల రాజేందర్


మామిడి చెట్ల బడి పాఠశాలలో...


కొత్తగూడెంటౌన్: హనుమాన్ బస్తీ సమీపంలోని పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు వస్తున్న హిజ్రాలు..


ఇల్లెందురూరల్: విజయలక్ష్మీనగర్‌లో ఓటు వేసిన స్థానికులు


కొత్తగూడెంటౌన్: రామవరంలోని పాత పోలీసు స్టేషన్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటర్లు


జూలూరుపాడు: గుండెపుడి పోలింగ్ కేంద్రంలో..


చుంచుపల్లి: కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్


కొత్తగూడెంటౌన్: 17వ వార్డులో బారులుదీరిన ప్రజలు..


ఇల్లెందు: మొయిన్ రోడ్ హైస్కూల్‌లో ఓటు వేసిన యువకులు


సుజాతనగర్: సీతంపేట బంజరలో ఓటు వేసిన అయ్యప్ప మాలధారులు

ఓటు వేసేందుకు క్యూ కట్టిన యువత


టేకులపల్లి: బొమ్మనపల్లిలో..


పాల్వంచ: మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు


సుజాతనగర్‌లో..


జూలూరుపాడు: తొలిసారి ఓటు వేసిన యువకులు




సూపర్‌బజార్(కొత్తగూడెం): ఓటు వేసిన అక్కాతమ్ముడు, టేకులపల్లి: శాంతినగర్‌లో..., కుంటల్లలో..

ఇల్లెందురూరల్: ఏ దేశమైనా అభివృద్ధి సాధించాలంటే ప్రజాస్వామ్యాన్ని బతికించాలి. ఇందు కోసం పెద్దపెద్ద సాహసాలేం చేయాల్సిన పనిలేదు. ప్రతీపౌరుడు నిజాయితీగా, స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగిచుకుంటే సరిపోతుంది. దేశ భవిష్యత్‌కు పట్టుకొమ్మలైన యువత అదే పనిచేసింది. బతుకు పోరాటంలో ఏ దిక్కునున్నా ఎన్నికల వేళ.. సొంతూరుకొచ్చి ప్రజాస్వామ్యంలో భాగస్వాములయ్యారు. ఓటింగ్ శాతం గణనీయంగా నమోదవడానికి దోహదపడ్డారు.

తొలిసారి ఓటు వేసే అవకాశం పొందిన యువత సమర్థులైన వారికే ఓటు వేశామని, తమ సమస్యలు పరిష్కరించగలిగే వారి కోసం తొలి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నామని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేసిన యువత అభిప్రాయాలు..


జూలూరుపాడు: వెంగన్నపాలెంలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు

సంతోషంగా ఉంది..



ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నా. తొలిసారి ఓటు వచ్చిన ఆనందంతో సద్వినియోగం చేసుకున్నా. మంచి పరిపాలన ఇవ్వగలిగే వ్యక్తికి ఓటు వేశానన్న సంతోషం మిగిలింది. మరింత ఓటింగ్ శాతం పెంచేందుకు యువత కృషి చేయాలి.

– నాగచైతన్య శబరి, విజయలక్ష్మీనగర్, ఇల్లెందు మండలం

పనిచేసే వారికే ఓటు వేశా..



తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకున్నందుకు ఆనందంగా ఉంది. భవిష్యత్‌లో నిజాయితీగా పనిచేస్తారని నమ్మకం కలిగిన వారికే ఓటు వేశా. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిబద్ధతతో పనిచేసే వారిని ఎన్నుకుంటే మంచి ప్రభుత్వాలు వస్తాయన్నది నా విశ్వాసం.

– అల్ల శృతి, సుభాష్‌నగర్, ఇల్లెందు మండలం

సమర్థతకే ఓటు వేశా..



తొలిసారి ఓటు వేసే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. ఎలాంటి పక్షపాతం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయాలన్న మనస్తత్వం కలిగి ఉన్న మంచి నేతకే ఓటు వేశా. సమర్థులను ఎన్నుకుంటేనే మంచి పాలన అందిస్తారన్నదే నా నమ్మకం.

– తోకల రూహత్ ప్రీతమ్, సుంకరగూడెం, ఇల్లెందు మండలం

పోలింగ్ బూత్‌ల్లో ఏజెంట్లు కరువు

ఇల్లెందు: ఇల్లెందు నియోజకవర్గంలో పలు మండలాల్లో పోలింగ్ బూత్‌లలో ఏజెంట్లు కరువయ్యారు. ప్రముఖంగా ఇల్లెందు పట్టణం, మండలంలో పలు ఓటర్లు తమకు డబ్బులు అందలేదని ఓటింగ్‌కు వెళ్లమని మొరాయించారు. చలిలోనూ మహిళలు, వృద్ధులు, యువకులు తమకు ఓటు కోసం అందజేసే డబ్బుల కోసం రాత్రంతా రోడ్ల మీద కాపలా కాశారు. చివరికి పోలీసులు చేరుకుని అక్కడి నుంచి పంపించి వేశారు. డబ్బులు పంపిణీ చేయనిదే ఓటుకు వెళ్లమని కొంతమంది పట్టుపట్టడంతో పోలింగ్ ముగింపు దశలో అక్కడక్కడా అందజేశారు. దీంతో పోలింగ్ మందకొడిగా సాగింది. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ పథకాలు పొందినవారు సైతం తమకు ఓటుకు డబ్బు కావాలని ఆందోళనలు చేయటం దురదృష్టకరంగా మారింది. ఎన్నికల అధికారులు ప్రతీ రెండు గంటలకు పోలింగ్ సరళిని ప్రకటించారు. నియోజకవర్గంలో మొత్తం 2,19,569 ఓట్లు ఉండగా, 1,74,118 ఓట్లు పోలయ్యాయి. 79.03 శాతం ఓటింగ్ నమోదు అయింది.

చీకటి గదిలో పోలింగ్

కొత్తగూడెంఅర్బన్: మున్సిపాలిటీ పరిధి కూలీలైన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ చీకటిగా ఉండడంతో పోలింగ్ సిబ్బంది, ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. వృద్ధులకు ఈవీఎంలలో గుర్తులు కనిపించకపోవడంతో, బయటకు వచ్చి తమ బాధను వెళ్లబుచ్చుకున్నారు. ఓటర్లు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అయినా సిబ్బంది స్పందించ లేదు. ఇదిలా ఉండగా పోలింగ్ స్టేషన్‌లోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదంటూ నిబంధనలు అమలు చేసిన పోలీసులు, వారు మాత్రం పోలింగ్ స్టేషన్ లోపల ఫోన్లు మాట్లాడడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. పోలీసుల తీరుపై ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు.

ఓటు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు

టేకులపల్లి: గురువారం జరిగిన పోలింగ్‌లో టేకులపల్లి మండలానికి చెందిన ఇల్లెందు అసెంబ్లీ అభ్యర్థులు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి బాదావత్ ప్రతాప్ మద్రాస్ తండాలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. స్వతంత్ర అభ్యర్థి గుగులోత్ భద్రు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కొత్తగూడెం జనసేన పార్టీ అభ్యర్థి లక్కినేని సురేందర్‌రావు టేకులపల్లి మండలం ముత్యాలంపాడులోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.


టేకులపల్లి మండలం మద్రాస్‌తండాలో ఓటు వేసిన బీఎస్పీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్, ఇల్లెందు మండలం మాణిక్యారంలో ఎన్డీ అభ్యర్థి కృష్ణ

పోలింగ్ కేంద్రాల్లో చేయూత


టేకులపల్లి పోలింగ్ కేంద్రంలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న వలంటీర్లు


తొమ్మిదోమైలు తండాలో వైద్య శిబిరం

టేకులపల్లి: మండలంలోని 44 పోలింగ్ కేంద్రాల్లో వలంటీర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, బీఎల్‌ఓలు సేవాభావాన్ని ప్రదర్శించారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వృద్ధులు, నడవలేనివారిని వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రం వరకు తీసుకెళ్లారు. బీఎల్‌ఓలు పోలింగ్ కేంద్రం ప్రాంగణంలో ఉండి ఓటర్లకు వారి వివరాలు వెల్లడించారు. సులానగర్ పీహెచ్‌సీ నుంచి ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పోలింగ్ కేంద్రంలో ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి వైద్యసేవలు అందించారు.


శాంతినగర్‌లో వైద్య శిబిరం


ఓటర్లకు వివరాలు తెలియజేస్తున్న బీఎల్‌ఓలు